# హజ్, ఉమ్రహ్ & జియారహ్ - 4

[ తెలుగు –Telugu –تلغو ]

**షేఖ్ అబ్దుల్ అజీజ్ బిన్ బాజ్ (రహిమహుల్లాహ్)**

**అనువాదం: ముహమ్మద్ కరీముల్లాహ్**

**రివ్యూ : షేఖ్ నజీర్ అహ్మద్**

2012 - 1433

IslamHouse.com

# ﴿ الحج والعمرة والزيارة - ٤ ﴾

« باللغة تلغو »

سماحة الشيخ عبد العزيز بن باز - رحمه الله

ترجمة: محمد كريم الله

مراجعة: شيخ نذير أحمد

2012 - 1433

IslamHouse.com

## నాలుగవ అధ్యాయం:

### దిల్ హజ్ 8వ తేదీన మీనాకు పయనమవటం:

దిల్ హజ్ నెల 8వ తేదీన ఇహ్రాం స్థితిలోనికి ప్రవేశించిన తరువాత మధ్యాహ్నం కంటే ముందు లేదా మధ్యాహ్నం తరువాత మీనాకు చేరుకోవటం సున్నతు. జమరతుల్ అఖబహ్ పై కంకర రాళ్ళు విసిరే వరకు, తరచుగా తల్బియహ్ (లబ్బైక్ అల్లాహుమ్మ లబ్బైక్ .... ) పలుకుతూ ఉండవలెను. హజ్ యాత్రికుడు దొహర్, అస్ర్, మగ్రిబ్, ఇషా మరియు మరుసటి దినపు ఫజ్ర్ నమాజులను మీనాలో చేయవలెను. సున్నతు ప్రకారం మీనాలో ప్రతి నమాజు దాని నిర్ణీత సమయంలోనే ఖస్ర్ (నాలుగు రకాతులకు బదులు రెండు రకాతులు) చేసి పూర్తి చేయవలెను. ఇతర సమయాలలో వలే దొహర్ మరియు అస్ర్ నమాజులు కలిపి జత చేయడం, మగ్రిబ్ మరియు ఇషా నమాజులు కలిపి జత చేయడం తగదు. మగ్రిబ్ మరియు ఫజ్ర్ నమాజులు మూడు మరియు రెండు రకాతులే కావడం వలన, ఎలాగూ ఖస్ర్ చేసే అవకాశం లేదు. ఈ విషయంలో మక్కహ్ నివాసులకు మరియు ఇతరులకు ఎలాంటి తేడా లేదు. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి

వసల్లం మీనాలో, అరఫహ్ లో మరియు ముజ్దలిఫహ్ లలో తనతో ఉన్న ప్రజలకు ఖస్ర్ నమాజులు చదవించారు. ఆ ప్రజలలో మక్కహ్ నివాసులూ ఉన్నారు మరియు ఇతర ప్రాంతాల నివాసులూ ఉన్నారు. ఆయన మక్కహ్ నివాసులను నమాజులను ఖస్ర్ చేయకుండా, పూర్తిగా ఆచరించమని ఆదేశించి ఉండలేదు. అలా ఖస్ర్ చేయకుండా, ఒకవేళ నమాజులను పూర్తిగా ఆచరించవలసిన అవసరం ఉంటే ఆయన మక్కహ్ నివాసులను తప్పకుండా ఆదేశించి ఉండేవారే కదా!

## అరఫహ్ మైదానానికి వెళ్ళడం:

అరఫహ్ దినమున హజ్ యాత్రికులు సూర్యోదయం అయిన తరువాత మీనా నుండి బయలుదేరి అరఫహ్ మైదానానికి చేరుకోవలెను. సున్నతు ప్రకారం ఒకవేళ అవకాశం లభిస్తే వారు మిట్టమధ్యాహ్నం వరకు నమీరహ్ వద్ద నిలబడవలెను. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలను పూర్తిగా అనుసరించాలనే ప్రయత్నంలో ఇది ఒక భాగం. మిట్టమధ్యాహ్నం తరువాత ఇమాం లేదా అతని సహాయకుడు హజ్ యాత్రికులకు అరఫహ్ దినం మరియు మరుసటి దినం గురించిన షరిఅహ్ ఆదేశాలను అనుసరించేలా సముచితమైన ప్రసంగం చేయవలెను. అల్లాహ్ యొక్క ఏకత్వం

(తౌహీద్) పై పటిష్టమైన విశ్వాసం గురించి, చిత్తశుద్ధి గురించి, తఖ్వా పాటించడం గురించి ప్రజలను ప్రోత్సహించవలెను. చెడు పనుల నుండి దూరంగా ఉంటూ, ఖుర్ఆన్ మరియు సున్నతులను అనుసరించి జీవించమని బోధించవలెను. ఖుర్ఆన్ మరియు సున్నతుల బోధనలను అనుసరించి తమ సమస్యలను పరిష్కరించుకోమని, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత విధానాన్ని మాత్రమే అనుసరించమని సూచించవలెను. ఇమాం ప్రసంగం తరువాత, ప్రజలు దొహర్ మరియు అస్ర్ నమాజులను కలిపి, ఒకే అదాన్ మరియు రెండు అఖామహ్ లతో ఖస్ర్ చేసి పూర్తి చేయవలెను.

## అరఫహ్ మైదానంలో నిలబడుట మరియు అక్కడి ఇతర ఆరాధనలు:

ఆ తరువాత ప్రజలు అరఫహ్ మైదానంలో నిలబడవలెను. బత్నె ఉర్నా అనే స్థలం తప్ప, మొత్తం అరఫహ్ మైదానంలో ఎక్కడైనా నిలబడవచ్చు. ఒకవేళ వీలయితే ఖిబ్లహ్ మరియు జబలె రహ్మాహ్ ల వైపు తిరిగి నిలబడవలెను. అంటే ఖిబ్లహ్ దిశల తమ ముందు జబలె రహ్మాహ్ ఉండేటట్లు నిలబడ వలెను. ఒకవేళ రెండింటికి అభిముఖంగా నిలబడ లేకపోతే, కేవలం ఖిబ్లహ్ వైపు మాత్రమే తిరిగి నిలబడవలెను.

అలా నిలబడినపుడు, హజ్ యాత్రికుడు అల్లాహ్ ను ధ్యానించడంలో, అల్లాహ్ ను వేడుకోవడంలో, ప్రార్థించడంలో మనస్పూర్తిగా నిమగ్నమై పోవలెను.

దుఆ చేసేటపుడు, రెండు చేతులు పైకెత్తి దుఆ చేయవలెను. లబ్బైక్ అనే తల్బియహ్ పలుకులు మరియు ఖుర్ఆన్ పఠనం కొనసాగించవలెను.

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను అనుసరించి ఈ క్రింది దుఆ చేయడం ఉత్తమం:

خَيْرُ الدُّعَاءِ دُعَآءُ يَوْمَ عَرَفَةَ، وَأَفْضَلُ مَا قُلْتُ أَنَا وَالنَّبِيُّونَ مِنْ قَبْلِي

ఖైరుద్దు ఆయి దుఆఉ యౌమ అరఫహ్ వఅఫ్దలు మాఖుల్తు అనా వ నబియ్యూన మిన్ ఖబ్లి

అరఫహ్ దినం నాటి దుఆ అన్నింటి కంటే ఉత్తమమైన దుఆ మరియు ఉత్తమమైన దుఆ - నేనూ మరియు నా కంటే పూర్వం వచ్చిన ప్రవక్తలు చేసిన ఈ దుఆ –

لاَ إِلهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيْكَ لَهُ ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ ،

يُحْيِي وَ يُمِيْتُ ،وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيْرٌ

లా ఇలాహ ఇల్లల్లాహు, వహ్దహు, లా షరీక లహు, లహుల్ ముల్కు వ లహుల్ హమ్దు, యుహ్ఈ వ యుమీతు, వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్.

ఆరాధింపబడే అర్హత కలిగిన ఆరాధ్యుడెవ్వడూ లేడు - ఒక్క అల్లాహ్ తప్ప. అల్లాహ్ యే మహోన్నతుడు. ఆరాధింపబడే అర్హత కలిగిన వాడెవ్వడూ లేడు - ఒక్క అల్లాహ్ తప్ప. ఆయన ఏకైకుడు. ఆయనకు భాగస్వాములెవ్వరూ లేరు. విశ్వమంతా ఆయనకే చెందింది మరియు సకల ప్రశంసలు ఆయనకే చెందుతాయి. చావు బ్రతుకులు ఆయన ఆధీనంలోనే ఉన్నాయి. ప్రతి దానిపై ఆయనకు ఆధిపత్యం ఉన్నది.

ఈ క్రింది నాలుగు ధ్యానాలను అల్లాహ్ ఎక్కువగా ఇష్టపడతాడని కొన్ని ప్రామాణిక ఉల్లేఖనలు తెలుపుతున్నాయి -

سُبْحَانَ الله

సుబ్హానల్లాహ్

అల్లాహ్ అన్ని రకాల లోపాలకు అతీతుడు, పరమ పవిత్రుడు

وَ الْحَمْدُ لله

వల్ హమ్దులిల్లాహ్

సకల ప్రశంసలు మరియు కృతజ్ఞతలు అల్లాహ్ కే

وَ لاَ إِلَهَ إِلاَّ الله

వలా ఇలాహ ఇల్లల్లాహ్

ఆరాధింపబడే అర్హతలు గల ఆరాధ్యుడెవ్వడూ లేడు – ఒక్క అల్లాహ్ తప్ప.

وَ الله أَكْبَرْ

వల్లాహు అక్బర్

అల్లాహ్ అందరి కంటే (అన్నింటి కంటే) మహోన్నతుడు.

ఈ పలుకులను మనస్సు లోపలి పొరలలో నుండి దృఢంగా విశ్వసిస్తూ, తరచుగా పలుకుతూ ఉండవలెను. అలాగే షరిఅహ్ ఆమోదించిన ఇతర

పలుకులు కూడా పలుకవలెను. ప్రత్యేకంగా వీటిని అరఫహ్ మైదానంలో ఈ అత్యుత్తమమైన దినం నాడు మనస్ఫూర్తిగా తరచుగా పలుకుతూ వలెను. ప్రత్యేకంగా హజ్ యాత్రికులు అల్లాహ్ యొక్క ఘనతను ప్రశంసించే కొన్ని సమగ్రమైన, విశేషమైన దుఆలను ఎంచుకొని, ఈ దినం నాడు వాటిని హృదయ పూర్వకంగా వేడుకోవలెను. వాటిలో కొన్ని క్రింద ఇవ్వబడినాయి:

سُبْحَانَ اللهِ وبِحَمْدِهِ، سُبْحَانَ اللهِ الْعَظِيمَ

సుబహానల్లాహి వ బిహమ్దిహి - సుబహానల్లాహిల్ అజీమ్.

ఆయన అన్ని లోపాలకూ అతీతుడు, పరమ పవిత్రుడు మరియు సకల ప్రశంసలు మరియు కృతజ్ఞతలు ఆయనకే చెందును – ఆయన అన్ని లోపాలకూ అతీతుడు, పరమ పవిత్రుడు, అత్యంత ఘనమైన వాడు.

لاَ إِلَهَ إِلاَ أَنْتَ سُبْحَانَكَ إِنِّي كُنْتُ مِنَ الظَّالِمِيْنَ

లా ఇలాహ ఇల్లా అంత, సుబహానక, ఇన్నీ కుంతు మినజ్జాలిమీన్

ఆరాధింపబడే అర్హతలు గల ఆరాధ్యుడెవ్వడూ లేడు – నీవు తప్ప. అన్ని లోపాలకూ అతీతుడివీ, పరమ పవిత్రుడివి. నిశ్చయంగా నేను

హద్దుమీరిన వారిలోని వాడినే (కేవలం నీ దయ కారణంగానే నేను హద్దుమీరక నీ దాసుడిగా మారగలిగాను).

لاَ إِلَهَ إِلاَّ الله وَلاَ نَعْبُدُ إِلاَّ إِيَّاهُ، لَهُ النَّعْمَةُ وَلَهُ الْفَضْلُ وَلَهُ الثَّنَاءُ الْحُسْنُ،

لاَ إِلَهَ إِلاَّ الله مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ وَلَوْ كَرِهِ الْكَافِرُونَ

లా ఇలాహ ఇల్లల్లాహ్, వ లా నఆబుదు ఇల్లా ఇయ్యాహు, లహున్నఅమతు, వ లహుల్ ఫద్లు, వ లహుథ్థానాఉల్ హుస్ను, లా ఇలాహ ఇల్లల్లాహు, ముఖ్లిసీన లహుద్దీన, వలవ్ కరిహల్ కాఫిరూన్

ఆరాధింపబడే అర్హత గలవాడెవ్వడూ లేడు – ఒక్క అల్లాహ్ తప్ప. మేమందరమూ కేవలం నిన్నే ఆరాధిస్తాము. అన్ని రకాల శుభాలు మరియు అనుగ్రహాలు ఆయనవే. అత్యంత ఘనమైన ప్రశంసలు కేవలం ఆయన కొరకే. ఆరాధింపబడే అర్హత గలవాడెవ్వడూ లేడు – ఒక్క అల్లాహ్ తప్ప. మా యొక్క చిత్తశుద్ధితో కూడిన విశ్వాసం ఆయన కొరకే – సత్యతిరస్కారులకిది అయిష్టమైనా సరే.

لاَ حَوْلَ وَلاَ قُوَّةَ إِلاَّ بِالله

లా హౌల వ లా ఖువ్వత ఇల్లా బిల్లాహ్

ఆయన వద్ద నున్న శక్తీ, సామర్థ్యం  తప్ప మరింకేదీ లేదు.

رَبَّنَا آتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَفِي الْآخِرَةِ حَسَنَةً وَقِنَا عَذَابَ النَّارِ

రబ్బనా ఆతినా పిద్దున్యా, హసనతవొ, వ ఫిల్ ఆఖిరతి హసనతవొ, వ ఖినా అదాబన్నార్

ఓ మా ప్రభూ! ఈ ప్రపంచంలో మాకు శుభాలను ప్రసాదించు మరియు పరలోకంలో కూడా శుభాలను ప్రసాదించు మరియు నరకాగ్ని శిక్ష నుండి మమ్ముల్ని కాపాడు.

أَللَّهُمَّ أَصْلِحْ لِي دِيْنِي الَّذِي هُوَ عِصْمَةُ أَمْرِي، وَأَصْلِحْ لِي دُنْيَاي الَّتِي فِيْهَا مَعَاشِي، وَأَصْلِحْ لِي آخِرَتِي الَّتِي فِيْهَا مَعَادِي، وَاجْعَلِ الْـحَيَاةِ زِيَادَةً لِي فِي كُلِّ خَيْرٍ، وَالْـمَوْتَ رَاحَةً لِي مِنْ كُلِّ شَرٍ

అల్లాహుమ్మ అస్లిహ్ లి దీనీ - అల్లదీ హువ ఇస్మతు అమ్రీ, వ అస్లిహ్ లీ దున్యాయ – అల్లతీ ఫీహా మఆషీ, వ అస్లిహ్ లీ ఆఖిరతీ – అల్లతీ ఫీహా

మఆదీ, వజ్అలిల్ హయాత జియాదతన్ లీ ఫీ కుల్లి ఖైరిన్, వల్ మౌత రాహతన్ లీ మిన్ కుల్లి షర్రిన్.

ఓ అల్లాహ్! నా ఆచరణలను (చెడు నుండి) కాపాడే విధంగా నా ధర్మాన్ని సరిదిద్దు. నా జీవనోపాధి ఉన్న నా ఈ ప్రపంచాన్ని సరిదిద్దు. నేను మరల వలసి ఉన్న నా పరలోకాన్ని సరిదిద్దు. నా కొరకు ప్రతి ఒక్క శుభంలోనూ నా ఈ జీవితాన్ని పొడిగించు. మరియు ప్రతి దుష్టత్వం నుండి నా మరణాన్ని కాపాడు.

أَعُوذُ بِالله مِنْ جَهْدِ الْبَلَاءِ، وَدَرَكِ الشَّقَاءِ، وَسُوْءِ الْقَضَاءِ، وَشَمَاتَةِ الأَعْدَاءِ

అఊదు బిల్లాహి మిన్ జహ్దిల్ బలాఇ, వ దరకిష్షఖాఇ, వ సూఇల్ ఖదాఇ, వ షమాతతిల్ ఆదాఇ.

కఠిన పరీక్షల నుండి, దురదృష్టాల నుండి, నాకు వ్యతిరేకమైన తీర్పుల నుండి మరియు విరోధుల అపహాస్యాల నుండి నేను అల్లాహ్ యొక్క శరణు వేడుకుంటున్నాను.

أَللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْهَمِّ وَالْحَزَنِ، وَمِنَ الْعَجْزِ وَالْكَسَلِ، وَمِنَ الْجُبْنِ وَالْبُخْلِ، وَمِنَ الْمَأْثَمِ وَالْمَغْرَمِ، وَمِنْ غَلَبَةِ الدَّيْنِ وَقَهْرِ الرِّجَالِ

అల్లాహుమ్మ ఇన్నీ అఊదు బిక మినల్ హమ్మ వల్ హజని, వ మినల్ అజ్ జి వల్ కసలి,  వ మినల్ జుబ్ని వల్ బుఖ్లి, వ మినల్ మఅథమి వల్ మగ్రమి,                                వ మిన్ గలబతిద్దీని వ ఖహ్రిర్రిజాలి.

ఓ అల్లాహ్! బాధలకు, కష్టాలకు, కలతలకు, విచారానికి, దు:ఖానికి, పీడనలకు, నిస్సహాయానికి, బద్ధకానికి, సోమరితనానికి, పిరికితనానికి, పాపాలకు మరియు అప్పులకు, అప్పుల భారముకు మరియు ఇతరులు నాపై ఆధిక్యం చలాయింటానికి వ్యతిరేకంగా నేను నీ శరణు వేడుకుంటున్నాను.

أَعُوذُ بِكَ اللَّهُمَّ مِنَ الْبَرْصِ وَالْجُنُوْنِ وَالْجُذَامِ وَمِنْ سَيِّءِ الْأَسْقَامِ

అఊదు బిక అల్లాహుమ్మ మినల్ బర్సి, వల్ జునూని, వల్ జుదామి, వ మిన్ సయ్యిఇల్ అస్ఖామి

ఓ అల్లాహ్! కుష్టురోగం నుండి, నల్ల కుష్టురోగం నుండి, పిచ్చితనం నుండి మరియు        ఇతర అసహ్యామైన వ్యాధుల నుండి నేను నీ శరణు వేడుకుంటున్నాను.

أَللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الْعَفْوَ وَالْعَافِيَةَ فِي الدُّنيا وَالْآخِرَةِ،

అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకల్ అఫ్వ వల్ ఆఫియత ఫిద్దున్యా వల్ ఆఖిరహ్

ఓ అల్లాహ్! ఇహపరలోకాలలో నీ మన్నింపు మరియు రక్షణ కొరకు నేను నిన్ను వేడుకుంటున్నాను.

أَللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الْعَفْوَ وَالْعَافِيَةَ فِي دِينِي وَدُنْيَايَ وَأَهْلِي وَمَالِي

అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకల్ అఫ్వ వల్ ఆఫియత ఫీ దీనీ వ దున్యాయ వ అహ్లీ వ మాలీ

ఓ అల్లాహ్! నా ధర్మం, నా ప్రపంచం, నా కుటుంబం మరియు నా సంపద యొక్క క్షేమం గురించి మరియు  నా మన్నింపు గురించి నేను నిన్ను వేడుకుంటున్నాను.

أَللَّهُمَّ اسْتُرْ عَوْرَاتِي وَآمِنْ رَوْعَاتِي، وَاحْفَظْنِي مِنْ بَيْنَ يَدَيَّ وَمِنْ خَلْفِي وَعَنْ يَمِيْنِي وَعَنْ شِمَالِي، وَمِنْ فَوْقِي وَأَعُوذُ بِعَظَمَتِكَ أَنْ أُغْتَالَ مِنْ تَحْتِي

అల్లాహుమ్మస్తుర్ ఔరాతీ, వ ఆమిన్ రౌఆతీ, వహ్ఫజ్నీ మిన్ బైని యదయ్య వ మిన్ ఖల్ఫీ, వఅన్ యమీనీ వఅన్ షిమాలీ, వమిన్ ఫౌఖీ, వఅఊదు బి అజమతిక అన్ ఉగ్తాల మిన్ తహ్తీ

ఓ అల్లాహ్! నా తప్పులను దాచివేయి మరియు భయం నుండి నన్ను కాపాడు, నా కుడిపైపు నుండి మరియు నా ఎడమ వైపు నుండి మరియు నా పై వైపు నుండి, నా ముందు నుండి మరియు నా వెనుక నుండి నన్ను రక్షించు. నా క్రింద నుండి నేను హత్య చేయబడతానేమో అనే భయంతో నేను నీ ఘనత ఆధారంగా నీ శరణు వేడుకుంటున్నాను.

أَللَّهُمَّ اغْفِرْ لِي خَطِيْئَتِي وَجَهْلِي وَإِسْرَافِي فِي أَمْرِي وَمَا أَنْتَ أَعْلَمُ بِهِ مِنِّي

అల్లాహుమ్మ గ్ఫర్లీ ఖతీఅతీ వ జహ్లీ వ ఇస్రాఫీ, ఫీ అమ్రీ వ మా అంత ఆలము బిహీ మిన్నీ

ఓ అల్లాహ్! నాకంటే అధికంగా నీకు తెలిసిన నా లోపాలను, అజ్ఞానాన్ని మరియు హద్దుమీరటాన్ని క్షమించు.

أَللَّهُمَّ اغْفِرْ لِي جَدِّي وَهَزْلِي وَخَطَئِي وَعَمْدِي وَكُلِّ ذَلِكَ عِنْدِي

అల్లాహుమ్మ గ్ఫర్లీ జిద్దీ వ హజ్లీ, వ ఖతాఇయీ, వ అమ్దీ వ కుల్లు దాలిక ఇందీ

ఓ అల్లాహ్! గంభీరంగా మరియు పరిహాసంగా నేను చేసిన పాపాలను మరియు నా చెడు ఆలోచనలను, నాలోని కొరతలను మరియు నాలోని లోపాలన్నింటినీ క్షమించు.

أَللَّهُمَّ اغْفِرْ لِي مَا قَدَّمْتُ وَمَا أَخَّرْتُ وَمَا أَسْرَرْتُ وَمَا أَعْلَنْتُ وَمَا أَنْتَ أَعْلَمُ بِهِ مِنِّي، أَنْتَ الْمُقَدِّمُ وَأَنْتَ الْمُؤَخِّرُ وَأَنْتَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيْرٌ

అల్లాహుమ్మగ్ఫర్లీ మా ఖద్దమ్తు, వ మా అఖ్ఖర్తు, వ మా అస్రర్తు, వ మా ఆలంతు, వ మా అంత ఆలము బిహీ మిన్నీ, అంతల్ ముఖద్దిము వ అంతల్ ముఅఖ్ఖిరు వ అంత అలా కుల్లి షైఇన్ ఖదీర్.

ఓ అల్లాహ్! నా ద్వారా పూర్వం జరిగిపోయిన వాటినీ మరియు జరుగబోయే వాటినీ క్షమించు, మరియు రహస్యంగానూ, బహిరంగంగానూ నా ద్వారా జరిగిపోయిన వాటినీ క్షమించు – అవి నా కంటే ఎక్కువగా నీకే తెలుసు. కేవలం నీవు మాత్రమే ఎవరినైనా ముందుకు పంపగలవు లేదా వెనక్కి తీసుకురాగలవు. కేవలం నీవు మాత్రమే అన్నింటిపై ఆధిపత్యం కలిగి ఉన్నావు.

أَللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الثَّبَاتَ فِي الْأَمْرِ وَالْعَزِيْمَةَ عَلَى الرُّشْدِ، وَأَسْأَلُكَ شُكْرَ نِعْمَتِكَ وَحُسْنَ عِبَادَتِكَ، وَأَسْأَلُكَ قَلْباً سَلِيْماً وِلِسَاناً صَادِقاً، وَأَسْأَلُكَ مِنْ خَيْرِ مَا تَعْلَمُ، وَأَعُوْذُ بِكَ مِنْ شَرِّ مَا تَعْلَمُ، وَأَسْتَغْفِرُكَ لِمَا تَعْلَمُ إِنَّكَ عَلاَّمُ الْغُيُوْبِ

అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక థ్థబాత ఫిల్ అమ్రి, వల్ అజీమత అలర్రుష్ది, వ అస్అలుక షుక్ర నేమతిక వ హుస్న ఇబాదతిక, వ అస్అలుక ఖల్బన్ సలీమా, వ లిసానన్ సాదిఖా, వ అస్అలుక మిన్ ఖైరి మా తాలము, వ అఊదుబిక మిన్ షర్రి మా తాలము, వ అస్తగ్ఫిరుక లిమా తాలము, ఇన్నక అల్లాముల్ గుయూబ్.

ఓ అల్లాహ్! నేను నీ నుండి అన్ని విషయాలలో స్థిరత్వాన్ని మరియు సన్మార్గాన్ని అనుసరించటంలో నిలకడను వేడుకుంటున్నాను. నీ అనుగ్రహాలకు బదులుగా నీకు కృతజ్ఞతలు తెలిపుకునే శక్తినీ మరియు నిన్ను సరిగ్గా ఆరాధించే శక్తినీ ప్రసాదించు. సన్మార్గం పై నడిపించే హృదయాన్ని మరియు సత్యాన్ని పలికే నాలుకను నేను నీ నుండి వేడుకుంటున్నాను. నీకు తెలిసిన మంచిని నేను నీ నుండి కోరుకుంటున్నాను. నీకు తెలిసిన ప్రతి చెడు నుండి నేను నీ వద్ద శరణు

కోరుకుంటున్నాను. నీకు తెలిసిన పాపాల నుండి నేను నీ మన్నింపును కోరుకుంటున్నాను. నిశ్చయంగా అన్ని గుప్త విషయాలు నీకే తెలుసు.

أَللَّهُمَّ رَبَّ النَّبِيِّ مُحَمَّدٍ عَلَيْهِ الصَّلاَةُ وَالسَّلاَمُ اغْفِرْ لِي ذَنْبِي، وَأَذْهِبْ غَيْظَ قَلْبِي، وَأَعِذْنِي مِنْ مُّضِلاَّتَ الْفِتْنِ مَا أَبْقَيْتَنِي

అల్లాహుమ్మ రబ్బన్నబియ్యి ముహమ్మదిస్ అలైహిస్సలాతు వస్సలామ్ – ఇగ్ఫర్లీ దంబీ వ అద్హిబ్ గైజ ఖల్బీ, వ అయిద్నీ మిమ్ ముదిల్లాతల్ ఫిత్ని మా అబ్ ఖైతనీ.

ఓ అల్లాహ్! ముహమ్మద్ యొక్క ప్రభువా! నా తప్పులను మన్నింపుము. క్రోధం నుండి నా హృదయాన్ని శుభ్రం చేయుము. నేను సజీవంగా ఉండాలని నీవు తలిచినంత కాలం వరకు, నన్ను దారి తప్పించే ఫిత్నాల (దుష్టత్వం) నుండి కాపాడుము.

أَللَّهُمَّ رَبَّ السَّمَاوَاتِ وَرَبَّ الْأَرْضِ وَرَبَّ الْعَرْشِ الْعَظِيْمِ، رَبُّنَا وَرَبُّ كُلِّ شَيْءٍ، فَالِقُ الْحَبِّ وَالنَّوَى، مُنْزِلُ التَّوْرَاةِ وَالْإِنْجِيْلِ وَالْقُرْآنِ، أَعُوْذُ بِكَ مِنْ شَرِّ كُلِّ شَيْءٍ أَنْتَ آخِذٌ بِنَاصِيَتِهِ، أَنْتَ الْأَوَّلُ فَلَيْسَ قَبْلَكَ شَيْءٌ، وَأَنْتَ الْآخِرُ فَلَيْسَ بَعْدُكَ شَيْءٌ، وَأَنْتَ الظَّاهِرُ فَلَيْسَ فَوْقُكَ شَيْءٌ، وَأَنْتَ الْبَاطِنُ فَلَيْسَ دُوْنَكَ شَيْءٌ، إِقْضِ عَنِّي الدَّيْنَ وَأَغْنِنِي مِنْ الْفَقْرِ

అల్లాహుమ్మ రబ్బస్సమావాతి వ రబ్బల్ అర్ది వ రబ్బల్ అర్షిల్ అజీమ్, రబ్బనా వ రబ్బు కుల్లి షైఇస్, ఫాలిఖుల్ హబ్బి వన్నవా, ముంజిలుత్తౌరాతి వల్ ఇంజీలి వల్ ఖుర్ఆన్, అఊదు బిక మింషర్రి కుల్లి షైఇస్ అంత ఆఖిదుంబి నాశియతిహి, అంతల్ అవ్వలు ఫలైస ఖబ్లక షైఉన్, వ అంతల్ ఆఖిరు ఫలైస బఆదక షైఉన్, వ అంతజ్జాహిరు ఫలైస ఫౌఖక షైఉన్, వ అంతల్ బాతిను ఫలైస దూనక షైఉన్, ఇఖ్ది అన్నీ అద్దీన వ అగ్నినీ మినల్ ఫఖ్రి.

ఓ అల్లాహ్! భూమ్యాకాశాల ప్రభువా మరియు మహోన్నతమైన అర్ష్ సింహాసనం యొక్క ప్రభువా! ఓ మా అందరి యొక్క మరియు అన్నింటి

యొక్క ప్రభువా! మొలకెత్తుట కొరకు విత్తనాల్ని మరియు గింజలన్ని చీల్చేవాడా మరియు మొక్కలు మొలకెత్తించేవాడా! నీవే తౌరాతును, గోస్పెలును మరియు ఖుర్ఆన్ ను అవతరింపజేసావు. నీ చేతిలో తన నుదురు చిక్కించుకుని ఉన్న ప్రతిదాని దుష్టత్వం నుండి నేను నీ శరణు కోరుతున్నాను. నీవే ప్రథముడివి – నీకు పూర్వం ఉనికిలో ఏదీ లేదు. నీవే కడపటి వాడివి – నీ తర్వాత ఉనికిలో ఏదీ ఉండదు. నీవే మహోన్నతుడివి – నీ పై ఏదీ లేదు. రహస్యాలన్నీ తెలిసిన వాడివి నీవే. గుప్తంగా దాచబడిన వాటిని నీ కంటే బాగా ఎరిగినవారు ఎవ్వరూ లేరు. నా తరుఫున నా ఋణాలు తీర్చు మరియు లేమీ, పేదరికం, దారిద్ర్యం, శూన్యత్వం మొదలైనవి నా దరిదాపులకు కూడా చేరనంత పటిష్టంగా, అభేద్యంగా నన్ను చేయి.

أَللَّهُمَّ أَعْطِ نَفْسِي تَقْوَاهَا وَزَكِّـهَا أَنْتَ خَيْرُ مَنْ زَكَّاهَا، أَنْتَ وَلِـيُّهَا وَمَوْلاَهَا

అల్లాహుమ్మ ఆతీ నఫ్సీ తఖ్వాహా వ జక్కిహా, అంత ఖైరు మిన్ జక్కాహా, అంత వలియ్యుహా వ మౌలాహా

ఓ అల్లాహ్! నాకు తఖ్వా (ధర్మనిష్ఠ) ను ప్రసాదించు మరియు నా ఆత్మను పవిత్రం చేయి. ఉత్తమంగా పవిత్రత చేకూర్చేవాడివి నీవే. ఉత్తముడివి నీవే, నా రక్షకుడివి నీవే మరియు నా పాలకుడివి నీవే.

أَللَّهُمَّ إِنِّي أَعُوْذُ بِكَ مِنَ الْعَـجَزِ وَالْكَسَلِ، وَأَعُوْذُ بِكَ مِنْ عَذَابِ الْقَبْرِ

అల్లాహుమ్మ ఇన్నీ అఊదు బిక మినల్అజజి, వల్ కసలీ,

వఅఊదు బిక మిన్ అదాబిల్ ఖబర్

ఓ అల్లాహ్! నిస్సహాయ స్థితి నుండి మరియు సోమరితనం నుండి నేను నీ శరణు వేడుకుంటున్నాను. మరియు సమాధి శిక్షల నుండి నేను నీ శరణు వేడుకుంటున్నాను.

أَللَّهُمَّ لَكَ أَسْلَمْتُ وَبِكَ آمَنْتُ وَعَلَيْكَ تَوَكَّلْتُ وَإِلَيْكَ أَنَبْتُ وَبِكَ خَاصَمْتُ،

أَعُوْذُ بِعِزَّتِكَ أَنْ تُضِلَّنِي لاَ إِلَهَ إِلاَّ أَنْتَ، أَنْتَ الْـحَيُّ الَّذِي لاَ يَمُوْتُ وَالْـجِنُّ

وَالْإِنْسُ يَمُوْتُوْنَ

అల్లాహుమ్మ లక అస్లమ్ తు, వ బిక ఆమన్ తు, వ అలైక తవక్కల్ తు, వ ఇలైక అనబ్ తు, వ బిక ఖాసమ్ తు, అఊదు బి ఇజ్జతిక అన్ తుదిల్లనీ, లా ఇలాహ ఇల్లా అంత, అంతల్ హయ్యుల్లదీ లా యమూతు వల్ జిన్ను, వల్ ఇన్సు యమూతూన్.

ఓ అల్లాహ్! నేను నీకు విధేయుడైనాను మరియు నిన్నే విశ్వసించాను, నిన్నే నమ్ముకున్నాను, నీవైపుకే మరలాను, నీ కొరకు పోరాడాను.

మార్గభ్రష్టత్వం నుండి నన్ను కాపాడమని నీ ఘనత ద్వారా నేను నిన్ను శరణు వేడుకుంటున్నాను. ఆరాధింపబడే అర్హత గలవారెవ్వరూ లేరు – ఒక్క నీవు తప్ప. నీవే శాశ్వతమైనవాడివి. నీకు చావు లేదు – కానీ, జిన్నాతులు మరియు మానవులకు చావు ఉంది.

أَللَّهُمَّ إِنِّي أَعُوْذُ بِكَ مِنْ عِلْمٍ لاَ يَنْفَعُ وَمِنْ قَلْبٍ لاَ يَخْشَعُ وَمِنْ نَفْسٍ لاَ تَشْبَعُ، وَمِنْ دَعْوَةٍ لاَ يُسْتَجَابُ لَهَا

అల్లాహుమ్మ ఇన్నీ అఊదు బిక మిన్ ఇల్మిన్ లా యంఫవు, వ మిన్ ఖల్బిన్ లా యఖ్షవు, వ మిన్ నఫ్సిన్ లా తష్బవు, వ మిన్ దావతిన్ లా యుస్తజాబు లహా

ఓ అల్లాహ్! ప్రయోజనం కలిగించని జ్ఞానం నుండి, భయపడని హృదయం నుండి, ఎన్నడూ తనివి తీరని / తృప్తి పొందని ఆత్మ నుండి మరియు స్వీకరించబడని ప్రార్థనల నుండి నేను నీ వద్ద శరణు వేడుకుంటున్నాను.

أَللَّهُمَّ جَنِّبْنِي مُنْكَرَاتِ الْأَخْلاَقِ وَالْأَعْمَالِ وَالْأَهْوَاءِ وَالْأَدْوَاءِ

అల్లాహుమ్మ జన్నిబ్ నీ ముంకరాతిల్ అఖ్లాఖి, వల్ ఆమాలి, వల్ అహ్వాయి, వల్ అద్వాయి.

ఓ అల్లాహ్! ప్రతి చెడు ప్రవర్తన నుండి, చెడు పనుల నుండి, చెడు ఆలోచనల నుండి మరియు రోగాల నుండి నేను నీ రక్షణ వేడుకుంటున్నాను.

أَللَّهُمَّ أَلْـهِمْنِي رُشْدِيْ وَأَعِذْنِي مِنْ شَرِّ نَـفْسِي

అల్లాహుమ్మ అల్ హిమ్ నీ రుష్ది, వ అయిద్ నీ మిన్ షర్రి నఫ్సీ

ఓ అల్లాహ్! నేను మార్గదర్శకత్వం ప్రసాదించు మరియు నాలోని చెడు నుండి నన్ను రక్షించు.

أَللَّهُمَّ اَكْفِنِي بِحَلاَلِكِ عَنْ حَرَامِكَ وَأَغْنِـنِي بِـفَضْلِكَ عَمَّنْ سِوَاكَ

అల్లాహుమ్మ అక్ఫినీ బి హలాలిక అన్ హరామిక, వ అగ్ నినీ బి ఫద్ లిక అమ్మన్ సివాక

ఓ అల్లాహ్! నా ఆవసరాలకు చాలినంతగా నాకు ధర్మసమ్మతమైన జీవనోపాధినే ప్రసాదించు గానీ, అధర్మమైంది కాదు. ఇతరుల నుండి అడుక్కునే గత్యంతరం రానీయకుండా, నీ ఆనుగ్రహాల ద్వారా నన్ను సంతృప్తి పరుచు,

أَللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الْـهُدَى وَالتُّـقَى وَالْعَفَافَ وَالْغِـنَـى

అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకల్ హుదా వ త్తుఖా, వల్ అఫాఫ  వల్ గినా

ఓ అల్లాహ్!  నేను నీ నుండి మార్గదర్శకత్వాన్ని, తఖ్వాను (ధర్మనిష్ఠను), సచ్ఛీలతను మరియు సమృద్ధిని కోరుకుంటున్నాను.

أَللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الْـهُدَى وَالسَّدَادَ

అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకల్ హుదా వస్సదాద

ఓ అల్లాహ్! నేను నీ నుండి మార్గదర్శకత్వాన్ని మరియు క్షేమాన్ని కోరుకుంటున్నాను.

أَللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الْـجَنَّةَ وَمَا قَرَّبَ إِلَيْهَا مِنْ قَوْلٍ أَوْ عَمَلٍ، وَأَعُوْذُ بِكَ مِنَ النَّارِ وَمَا قَرَّبَ إِلَيْهَا مِنْ قَوْلٍ أَوْ عَمَلٍ، وَأَسْأَلُكَ أَنْ تَـجْعَلَ كُلَّ قَضَاءٍ قَضَيْتَهُ لِـي خَيْراً

అల్లాహుమ్మ ఇన్ని అస్అలుకల్ జన్నత, వ మా ఖర్రబ ఇలైహా మిన్ ఖౌలిన్ ఔవ్ అమలిన్, వ అఊదుబిక మినన్నారి వ మా ఖర్రబ ఇలైహా

మిన్ ఖొలిస్ ఔప్ అమలిన్, వ అస్అలుక అన్ తజ్అల కుల్ల ఖదాయిన్ ఖద్దైతహు లీ ఖైరా

ఓ అల్లాహ్! నేను నీ నుండి స్వర్గాన్ని మరియు స్వర్గం సమీపానికి చేర్చే పలుకు మరియు పని కోరుకుంటున్నాను. నేను నరకాగ్ని నుండి మరియు నరకం సమీపానికి చేర్చే పలుకు మరియు పని నుండి నీ శరణు వేడుకుంటున్నాను. మరియు నీవు నా కోసం వ్రాసిపెట్టిన ప్రతిదానినీ శుభంగా మార్చమని నేను నిన్ను వేడుకుంటున్నాను.

لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيْكَ لَهُ، لَهُ الْـمُلْكُ وَلَهُ الْـحَمْدُ يُـحْيِي وَيُـمِيْتُ بِـيَدِهِ الْـخَيْرُ وَهُوَ عَلَى كُلِّ شَـيْءٍ قَـدِيْرٌ

లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహు లా షరీక లహు, లహుల్ ముల్కు వ లహుల్ హమ్ దు, యుహ్యీ వ యుమీతు, బి యదిహిల్ ఖైరు, వహువ అలా కుల్లి షైయిన్ ఖదీర్

అల్లాహ్ తప్ప ఆరాధింపబడే అర్హతలు గల వారెవ్వరూ లేరు. ఆయన ఏకైకుడు. ఆయనకు భాగస్వాములెవ్వరూ లేరు. సకల లోకాలు మరియు సమస్త ప్రశంసలు ఆయనకే చెందుతాయి. చావుబ్రతుకులు

ఆయన ఆదేశంతోనే సంభవిస్తాయి. శుభమంతా ఆయన చేతుల్లోనే ఉంది. మరియు ప్రతి దానినీ శాసించే శక్తిసామర్థ్యాలు గలవాడు ఆయనే.

سُبْحَانَ اللهِ وَالْـحَمْدُ للهِ وَلاَ إِلَهَ إِلاَّ اللهُ وَاللهُ أَكْبَرُ، وَلاَ حَوْلَ وَلاَ قُوَّةَ إِلاَّ بِاللهِ الْعَلِيِّ الْعَظِيْمِ

సుబహానల్లాహి, వల్ హమ్ దులిల్లాహి, వ లా ఇలాహ ఇల్లల్లాహ్, వల్లాహు అక్బర్, వ లా హౌల వ లా ఖువ్వత ఇల్లా బిల్లాహిల్ అలియ్యిల్ అజీమ్

అల్లాహ్ యే పరమ పవిత్రుడు, సకల ప్రశంసలు మరియు కృతజ్ఞతలు అల్లాహ్ కే, అల్లాహ్ తప్ప ఆరాధింపబడే అర్హతలు గలవారెవ్వరూ లేరు, అల్లాహ్ యే మహోన్నతుడు. అల్లాహ్ తప్ప - అంతటి శక్తిసామర్థ్యాలు గలవారెవ్వరూ లేరు. ఆయనే మహోన్నతుడు, ఘనత గల వాడూను.

أَللَّهُمَّ صَلِّ عَلَى مُـحَمَّدٍ وَعَلَى آلِ مُـحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلَى إِبْرَاهِيْمَ وَعَلَى آلِ إِبْرَاهِيْمَ إِنَّكَ حَـمِيْدٌ مَـجِيْدٌ،

وَبَارِكْ عَلَى مُـحَمَّدٍ وَعَلَى آلِ مُـحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلَى إِبْـرَاهِـيْمَ وَعَلَى آلِ إِبْـرَاهِـيْمَ

إِنَّكَ حَـمِيْدٌ مَـجِيْدٌ

అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదున్ మజీద్.

అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్ త అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదున్ మజీద్.

ఓ అల్లాహ్! ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం) పై మరియు ఆయన కుటుంబంపై నీవు కారుణ్యం కురిపించినట్లుగా ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై మరియు ఆయన కుటుంబం పై కారుణ్యం కురిపించు. నిశ్చయంగా కేవలం నీవు మాత్రమే స్తుతింపదగిన వాడవు మరియు గొప్ప ఘనత గల వాడవూను.

ఓ అల్లాహ్! ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం) పై మరియు ఆయన కుటుంబం పై శుభాలు కురిపించినట్లుగా ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై మరియు ఆయన కుటుంబం పై శుభాలు కురిపించు. నిశ్చయంగా

కేవలం నీవు మాత్రమే స్తుతింపదగిన వాడవు మరియు గొప్ప ఘనత గలవాడవూను.

رَبَّنَا آتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَفِي الْآخِرَةِ حَسَنَةً وَقِنَا عَذَابَ النَّارِ

రబ్బనా ఆతినా ఫిద్దున్యా హసనతప్ వ ఫిల్ ఆఖిరతి హసనప్ వ ఖినా అదాబన్నార్

ఓ నా ప్రభూ! ఈ లోకంలో మాకు శుభాన్ని ప్రసాదించు మరియు పరలోకంలో మాకు శుభాన్ని ప్రసాదించు మరియు మమ్మల్ని నరకాగ్ని నుండి కాపాడు.

పై వాటితో పాటు హజ్ యాత్రికులు ఈ పవిత్ర స్థలంలో పూర్తిగా అల్లాహ్ యొక్క స్మరణలతో నిండిన ఇతర దుఆలు కూడా చేస్తూ, వీలయినంత ఎక్కువగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ పంపాలి. ఈ దుఆలు చేసేటప్పుడు హృదయ పూర్వకంగా ఏడుస్తూ, ఇహపరలోకాలలో శుభాలు ప్రసాదించమని అల్లాహ్ ను వేడుకోవాలి. దుఆ చేసేటపుడు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తరచుగా దానిని మూడు సార్లు రిపీట్ చేసేవారు. కాబట్టి మనం కూడా ఆయన సంప్రదాయాన్ని అనుసరించడానికి ప్రయత్నించాలి. అరఫహ్

మైదానంలో ముస్లింలు వినయం, నమ్రత, నిగర్వం, అణుకువలను ప్రదర్శిస్తూ, ఆయన దయాదాక్షిణ్యాలను మరియు మన్నింపును ఆశిస్తూ పూర్తిగా అల్లాహ్ వైపు మరలాలి, ఆయన సహాయాన్ని అర్ధించాలి, ఆయనకు పూర్తిగా సమర్పించుకోవాలి, ఆయన వైపుకు వంగాలి. ఆయన యొక్క శిక్షలకు మరియు ఆగ్రహానికి వారు భయపడాలి. వారు తాము చేసిన పాపాలను జ్ఞాపకం చేసుకుని, చిత్తశుద్ధితో తౌబా చేసుకుంటూ, వాటిని క్షమించమని పెద్ద ఎత్తున ప్రజలు ఒకే చోట చేరిన ఆ మహోన్నతమైన పర్వదినాన అల్లాహ్ ను వేడుకోవాలి. ప్రత్యేకంగా ఈ రోజున అల్లాహ్ తన దాసులపై ఎక్కువ అనుగ్రహం చూపుతాడు మరియు సగర్వంగా తన దైవదూతల ముందు వారి గురించి కొనియాడతాడు. అల్లాహ్ ప్రత్యేకంగా ఈ రోజున అనేక మందిని నరకంలో నుండి తప్పిస్తాడు. అరఫహ్ రోజున షైతాను ఎన్నడూ లేనంతగా చిన్నబుచ్చుకున్నట్లు మరియు ఘోరమైన పరాభవానికి గురైనట్లు కనబడతాడు - బదర్ యుద్ధం రోజును గాకుండా. తన దాసులపై అల్లాహ్ చూపే అపరిమితమైన అనుగ్రహాలను, అనేక మంది ప్రజలు విడుదల చేయబడటాన్ని మరియు క్షమింపబడటాన్ని షైతాను ఈరోజున చూస్తాడు. దీని గురించి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి

వసల్లం తెలిపిన హదీథు ఆయెషా రదియల్లాహు అన్హా ఉల్లేఖన ఆధారంగా సహీహ్ బుఖారీలో ఇలా నమోదు చేయబడింది:

مَا مِنْ يَوْمٍ أَكْثَرُ مِنْ أَنْ يُعْتِقَ اللهُ فِيْهِ عَبْداً مِنَ النَّارِ مِنْ يَوْمِ عَرَفَةَ، وَإِنَّهُ لَيَدْنُوْ ثُمَّ يُبَاهِي بِهِمُ الْمَلاَئِكَةَ فَيَقُولُ مَا أَرَادَ هَؤُلاَءِ

మామిన్ యౌమిన్ అక్థరు మిన్ అన్ యుతిఖల్లాహు ఫీహి అబ్దన్ మినన్నారి మిన్ యౌమి అరఫహ్ వ ఇన్నహు లయద్నూ థుమ్మ యుబాహీ బిహిముల్ మలాయికత ఫయఖూలు మా అరాద హాఉలాయి

అల్లాహ్ అంత ఎక్కువగా తన దాసులను నరకాగ్ని నుండి విడుదల చేయడు – అరఫాత్ రోజున తప్ప. ఆయన మానవుడికి సమీపంగా వస్తాడు మరియు తన దైవదూతలతో వారి గురించి సగర్వంగా కొనియాడతాడు. ఆయనిలా అంటాడు: "ఈ నా దాసులు ఏమి కావాలని వేడుకుంటున్నారు?"

కాబట్టి ముస్లింలు మంచి నడవడికను ప్రదర్శిస్తూ, తమ బద్ధశత్రువైన షైతానును అవమానం పాలు చేయవలెను. ఎంత ఎక్కువగా వారు మనస్ఫూర్తిగా అల్లాహ్ స్మరిస్తూ, వేడుకుంటూ, తాము చేసిన పాపాలన్నింటికీ పశ్చాత్తాప పడుతూ మరియు అల్లాహ్ యొక్క

మన్నింపును అర్థిస్తూ ఉంటే, షైతాను అంత ఎక్కువగా నిరాశా, నిస్పృహలకు గురవుతూ, బాధ పడతాడు. సూర్యాస్తమయం వరకు యాత్రికుడు అల్లాహ్ యొక్క స్మరణలో మరియు దుఆలలో మనస్పూర్తిగా ఏడుస్తూ గడప వలెను.

సూర్యాస్తమయం తర్వాత, ప్రజలు ప్రశాంతంగా ముజ్దలిఫహ్ వైపుకు మరలాలి. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సంప్రదాయాన్ని అనుసరిస్తూ, వారు తరుచుగా తల్బియహ్పలుకుతూ ఉండాలి మరియు ముజ్దలిఫహ్ ప్రాంతంలో వ్యాపించాలి. సూర్యాస్తమయం కంటే ముందే అరఫాత్ మైదానం వదిలిపెట్టడం అనుమతించబడలేదు.

సూర్యాస్తమయం పూర్తయ్యే వరకు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అరఫహ్ మైదానంలో గడిపారు. అంతిమ హజ్ లో ఆయన ఇలా బోధించారు:

خُذُوْا عَنِّي مَنَاسِكَكُمْ

ఖుదూ అన్నీ మనాసికకుమ్

"నా నుండి మీరు మీ హజ్ ఆచరణలు నేర్చుకోండి"

## ముజ్దలిఫహ్ లో రాత్రి గడపటం:

అల్ ముజ్దలిఫహ్ చేరుకోగానే ప్రజలు తమ మగ్రిబ్ మరియు ఇషా నమాజులను, ఒక అదాన్ మరియు రెండు అఖామహ్ లతో పూర్తి చేయాలి. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడా ఇలాగే చేసినారు గనుక. ప్రజలు మగ్రిబ్ సమయంలో అక్కడికి చేరినా లేదా ఇషా సమయంలో అక్కడికి చేరినా ఇదే క్రమంలో వాటిని పూర్తి చేయవలసి ఉంటుంది. ఎవరైతే ముజ్దలిఫహ్ చేరుకోగానే నమాజులు పూర్తి చేయకుండా, షరిఅహ్ లో ఆదేశించబడిందని నమ్ముతూ ముందుగా కంకర రాళ్ళు ఏరుకోవటం మొదలు పెడతారో, వారు తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే ఇది ఎలాంటి షరిఅహ్ ఆధారం లేని ఒక తప్పుడు అభిప్రాయం మాత్రమే. అల్ మష్అరల్ హరమ్ అనే ప్రాంతం చేరిన తర్వాతనే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరులను కంకర రాళ్ళు ఏరుకోమని ఆదేశించారు. కాబట్టి ఆ ప్రాంతంలో ఎక్కడి నుండైనా సరే కంకర రాళ్ళు ఏరుకోవచ్చు. కంకర రాళ్ళు ఏరు కోవటానికి కేవలం అల్ ముజ్దలిఫహ్ ప్రాంతం మాత్రమే ప్రత్యేకించబడలేదు. కాబట్టి కంకర రాళ్ళు ఏరు కునేందుకు మీనా ప్రాంతం కూడా ముజ్దలిఫహ్ ప్రాంతం వలెనే ధర్మసమ్మతమైనది. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం

సంప్రదాయం ప్రకారం మొదటి రోజు కేవలం ఏడు కంకర రాళ్ళు మాత్రమే జమరతుల్ అఖబహ్ పై విసర వలసి ఉంది. మిగిలిన మూడు దినాలలో ప్రతి రోజు మీనాలో నుండే 21 కంకర రాళ్ళు సేకరించి, మూడు జమరాతులపై విసర వలసి ఉంది.

కంకర రాళ్ళను నీటితో కడగవలసిన అవసరం లేదు. వాటిని కడగకుండా అలానే జమరాతులపై విసరాలి. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం లేదా ఆయన సహచరుల సంప్రదాయంలో అలా కంకర రాళ్ళను కడగ వలసిన ప్రస్తావన లేదు. ఒకసారి వాడిన కంకర రాళ్ళను మరలా వాడకూడదు.

**స్త్రీలను, పిల్లలను రాత్రి సమయంలోనే మీనా వైపు పంపివేయటానికి అనుమతి ఉంది:**

హజ్ యాత్రికులు అల్ ముజ్దలిఫహ్ లో రాత్రి గడప వలసి ఉంది. అయితే ఆయెషా రదియల్లాహు అన్హా మరియు ఉమ్మె సలమాహ్ రదియల్లాహు అన్హాలు ఉల్లేఖించిన హదీథు ఆధారంగా అర్థరాత్రి దాటిన తరువాత బలహీనులు, స్త్రీలు మరియు పిల్లలను మీనా వైపు పంపివేయవచ్చు. మిగిలిన యాత్రికులు ఫజర్ సమయం వరకు అల్ ముజ్దలిఫహ్ లోనే గడప వలసి ఉంది. ఫజర్ నమాజు తరువాత

ఉదయపు వెలుగు పూర్తిగా వ్యాపించే వరకు, వారుఅల్ మష్అరల్ హరమ్ ఎదురుగా ఖిబ్లహ్ వైపు తిరిగి నిలబడి, వీలయినంత ఎక్కువగా అల్లాహ్ ను స్మరించాలి, దుఆలు చేసుకోవాలి, అల్లాహ్ ను ప్రశంసించాలి. దుఆ చేసేటప్పుడు తమ చేతులను పైకెత్తి దుఆ చేయటం ఉత్తమం. అల్ మష్అరల్ హరమ్ ప్రక్కనే నిలబడ వలసిన అవసరం లేదు. ఎక్కడ స్థలం దొరికితే అక్కడ నిలబడ వచ్చు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు:

وَقَمْتُ هَهُنَا – وَجَمْعٌ كُلُّهَا مَوْقِفْ

వ ఖంతు హాహునా వ జమ్ ఉన్ కుల్లహా మౌఖిఫ్

“నేను అల్ మష్అరల్ హరమ్ వద్ద నిలబడినాను. అయితే, ముజ్దలిఫహ్ మొత్తం నిలబడటానికి తగినదే.” ముస్లిం హదీథు గ్రంథం.

## ఉదయం మీనా వైపు వెళ్ళటం మరియు జమరతుల్ అఖబహ్ పై కంకర రాళ్ళు విసరటం:

బాగా తెల్లవారిన తరువాత సూర్యోదయం కాక మునుపే యాత్రికులు మీనా వైపు బయలు దేరాలి. మార్గంలో అల్లాహ్ ను ప్రార్థిస్తూ వారు ప్రయాణం సాగించాలి. ముహస్సర్ లోయను దాటేటప్పుడు వారు

త్వరత్వరగా దాటాలి. ఎందుకంటే పూర్వం అక్కడ ఏనుగుల సైన్యం పై అల్లాహ్ యొక్క ఉపద్రవము అవతరించింది. మీనా చేరుకున్న తరువాత వారు తల్బియహ్ పలకటం ఆపివేయాలి. ఎందుకంటే వారు జమరాతు దగ్గరకు చేరుకుంటారు గనుక. అక్కడకు చేరుకున్న వెంటనే వారు ఏడు కంకర రాళ్ళను ఒక్కొక్కటిగా జమరతుల్ అఖబహ్ పై విసరాలి. కంకర రాళ్ళు విసరటానికి తమ చేతులు పైకెత్తిన ప్రతిసారీ వారిలా పలకాలి,

అల్లాహు అక్బర్ – అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు - وَ اللهُ أَكْبَرُ

కంకర రాళ్ళు విసిరేటప్పుడు, కాబా గృహం మీ ఎడమ వైపున మరియు మీనా ప్రాంతం మీ కుడి వైపున ఉండి, మీరు లోయలో నుండి కంకర రాళ్ళు విసరాలి. ఎందుకంటే ఇలా చేయడం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నతు. అయితే, ఒకవేళ ఎవరైనా దీనికి వ్యతిరేక దిశలో నుండి రాళ్ళు విసిరినా పర్వాలేదు – కానీ అవి జమరాతు స్థంభానికి తగలాలి. ఒకవేళ అది దూరంగా పడినా దోషమేమీ లేదు. ఇది పండితుల అభిప్రాయం. దీనిని షర అల్ ముహద్దబ్ అనే పుస్తకంగా ఇమాం నవవీ గారు స్పష్టంగా చర్చించారు. వేరు శెనగ గింజ సైజులోని కంకర రాళ్ళను ఏరుకుంటే చాలు. అలాగాక, పెద్ద పెద్ద రాళ్ళు ఏరుకోవద్దు.

జమరహ్ తు అఖబహ్ పై కంకర రాళ్ళు విసిరిన తర్వాత, హజ్ యాత్రికుడు తన బలిపశువును ఖుర్బానీ చేయవలెను. ఖుర్బానీ చేసేటపుడు, ఇలా ఉచ్ఛరించాలి:

بِسْمِ اللهِ وَاللهُ أَكْبَرُ، أَللَّهُمَّ هَذَا مِنْكَ وَ لَكَ

బిస్మిల్లాహి వల్లాహు అక్బర్, అల్లాహుమ్మ హాదా మింక వ లక

అల్లాహ్ పేరుతో, అల్లాహ్ అందరికంటే మహోన్నతుడు, ఓ అల్లాహ్! ఇది నీ నుండే (నాకు లభించింది) మరియు ఇది నీ కొరకే (నేను ఖుర్బానీ చేస్తున్నాను)

ఖిబ్లహ్ వైపు ముఖం ఉండేటట్లు, పశువును నేలపై పడవేయవలెను. అయితే, ఒంటెను ఖుర్బానీ చేసేటపుడు, దానిని నిలుచోబెట్టి, ఎడమవైపు కాళ్ళను కట్టివేయాలి. మేక, గొర్రె లేదా ఆవును ఖుర్బానీ చేసేటపుడు, వాటి ఎడమవైపు పడవేయాలి. ఒకవేళ ఎవరైనా బలిపశువును ఖిబ్లహ్ దిశ వైపు గాకుండా వేరే దిశ వైపు పడవేసి ఖుర్బానీ చేస్తే, వారికి ఒక సున్నతు ఆచరణను వదిలి వేసినవారవుతారు. అయితే అది వారి ఖుర్బానీ స్వీకరణలో ఆటంకంగా మారదు. బలిపశువును ఖుర్బానీ చేసేటపుడు, దానిని ఖిబ్లహ్ దిశవైపు

పరుండ పెట్టడం ఒక సున్నతు ఆచరణ. అయితే, అలా చేయటం తప్పని సరిగా చేయవలసిన ఫర్ద్ ఆచరణ కాదు. తన బలి పశువు మాంసంలో నుండి కొంత తిని, మిగిలిన దానిని పేదలలో పంచి పెట్టాలి. ఎందుకంటే, దీని గురించి ఖుర్ఆన్ లోని అల్లాహ్ ఆదేశం ఇలా ఉంది ...

فَكُلُوا مِنْهَا وَأَطْعِمُوا الْبَائِسَ الْفَقِيرَ 22:28

.... ఫకులూ మిన్హా వ అత్ఇముల్ బాఇసల్ ఫఖీర్ 22:28

తర్వాత, దానిని భుజించండి మరియు దానిని పేదలకు భోజనం పెట్టండి 22:28

## ఖుర్బానీ అనుమతించబడిన దినాల గురించి:

పండితుల అభిప్రాయం ప్రకారం, పండుగ రోజు (దిల్ హజ్ 10వ తేదీ) నుండి నాలుగో రోజు (దిల్ హజ్ 13వ తేదీ) సూర్యాస్తమయం వరకు ఖుర్బానీ చేయవచ్చు. ఖుర్బానీ చేసిన తర్వాత, హజ్ యాత్రికుడు తల వెంట్రుకలు పూర్తిగా గొరిగించుకోవాలి లేదా చిన్నగా కత్తిరించుకోవాలి. పూర్తిగా గొరిగించుకోవటం మంచిది ఎందుకంటే పూర్తిగా తల గొరిగించుకున్నవారి మన్నింపు మరియు క్షమాభిక్ష కొరకు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడు సార్లు దుఆ చేసారు

మరియు చిన్నగా కత్తిరించుకున్నవారి కొరకు కేవలం ఒక్కసారి మాత్రమే దుఆ చేసారు.

ఒకవేళ ఎవరైనా తల వెంట్రుకలు చిన్నగా కత్తిరించుకోవాలనుకుంటే, తల వెంట్రుకలు అక్కడక్కడ కత్తిరించుకోవటం కాదు, తలపై నున్న మొత్తం వెంట్రుకలన్నీ సమానంగా కత్తిరించుకోవాలి. అయితే మహిళలు మాత్రం తల వెంట్రుకలలో నుండి దాదాపు అంగుళం మేర కత్తిరింపజేసుకుంటే చాలు. జమరహ్ తు అఖబహ్ పై కంకర రాళ్ళు విసరటం మరియు తల వెంట్రుకలు గొరిగించుకోవటం/ కత్తిరింపజేసుకోవటం పూర్తయిన తర్వాత, హజ్ యాత్రికుడి పైనుండి భార్యాభర్తల సంభోగం తప్ప, ఇహ్రాం స్థితిలోని మిగతా నిబంధనలన్నీ తొలిగిపోతాయి. ఇహ్రాం నిబంధనలు తొలిగిపోయే మొదటి దశ ఇది.

తర్వాత, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సున్నతు ప్రకారం అత్తరు పూసుకుని, మామూలు దుస్తులలో కఅబహ్ గృహం యొక్క తవాఫ్ చేయటానికి వెళ్ళవచ్చు. దీని గురించిన ఆయేషా రదియల్లాహు అన్హా ఉల్లేఖన:

كُنْتُ أَطَيِّبُ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمْ لِإِحْرَامِهِ قَبْلَ أَنْ يُحْرِمَ، وَلِحِلِّهِ قَبْلَ أَنْ يَطُوْفَ بِالْبَيْتِ

కుంతు అతయ్యిబు రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వ సల్లం లి ఇహ్రామిహి ఖబ్ల అన్ యుహ్రిమ వలిహిల్లిహి  ఖబ్ల అన్ యతూఫ బిల్ బైతి

కఅబహ్ గృహ తవాఫ్ చేయటానికి ఇహ్రాం ధరించక ముందు మరియు ఇహ్రాం విడిచిన తర్వాత నేను ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అత్తరు పూసేదాన్ని.

ఈ తవాఫ్ ను తవాఫె ఇఫాదహ్ లేదా తవాఫె జియారహ్ అంటారు. ఇది హజ్ ఆచరణలలోని ఒక తప్పని సరి ఆచరణ. ఎవరైతే ఈ తవాఫ్ చేయలేదో, అతని హజ్ పూర్తికాదు.

ఈ విషయాన్ని ఖుర్ఆన్ స్పష్టంగా ఇలా తెలుపుతున్నది:

ثُمَّ لْيَقْضُوا تَفَثَهُمْ وَلْيُوفُوا نُذُورَهُمْ وَلْيَطَّوَّفُوا بِالْبَيْتِ الْعَتِيقِ ٢٢:٢٩

**థుమ్మల్ యఖ్దూ తఫథహుమ్ వల్ యూఫూ నుదూరహుమ్ వల్ యత్తవ్వఫూ బిల్ బైతిల్ అతీఖ్**

**తర్వాత వారు తమకు నిర్దేశించబడిన బాధ్యతలు (హజ్ ఆచరణలు) పూర్తిచేయాలి, తమ వాగ్దానాలు పూర్తి చేయాలి మరియు ప్రాచీన గృహ (కాబాగృహ) తవాఫ్ పూర్తిచేయాలి.** 22:29

తవాఫ్ పూర్తి చేసిన తర్వాత మఖామె ఇబ్రాహీం వద్ద రెండు రకాతుల నమాజు చేయాలి. ఒకవేళ హజ్జె తమత్తు పద్ధతిలో అతను హజ్ చేస్తున్నట్లయితే, సఫా మరియు మర్వహ్ ల మధ్య అతను సయీ కూడా పూర్తి చేయాలి. ఈ సయీ అతని హజ్ సయీ గా పరిగణించబడుతుంది. మక్కహ్ చేరుకున్నపుడు చేసిన ఉమ్రహ్ తోపాటు అతను అంతకు ముందు చేసిన సయీ, ఉమ్రహ్ కు చెందిన సయీగా పరిగణించబడుతుంది.

**హజ్జె తమత్తు పద్ధతిలో హజ్ చేసేవారికి ఒక సయీ చాలదు.**

ఆయేషా రదియల్లాహు అన్హా ఉల్లేఖించిన హదీథు ఆధారంగా, హజ్జె తమత్తు పద్ధతిలో హజ్ చేసేవారు ఒక సయీ మాత్రమే చేయకూడదని పండితులందరి అభిప్రాయం. హజ్ కొరకు ప్రవక్త ముహమ్మద్

సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు తాము కూడా వెళ్ళామని ఆయెషా రదియల్లాహు అన్హా తెలిపారు. హజ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా బోధించారని ఆవిడ ఉల్లేఖించారు:

مَنْ كَانَ مَعَهُ هَدْيٌ فَلْيُهِلَّ بِالْحَجِّ مَعَ الْعُمْرَةِ، ثُمَّ لاَ يَحِلَّ حَتَّى يَحِلَّ مِنْهُمَا جَمِيْعاً

మన్ కాన మఅహు హద్యున్ ఫల్ యుహిల్ల బిల్ హజ్జి మఅల్ ఉమ్రతి
థుమ్మ లా యహిల్ల హత్తా యహిల్ల మిన్హుమా జమీఅన్

ఎవరి వద్దనైతే ఖుర్బానీ పశువు వెంట ఉందో, వారు ఉమ్రహ్ మరియు హజ్ కొరకు ఇహ్రాం ధరించాలి మరియు అతను ఉమ్రహ్ మరియు హజ్ పూర్తి చేసిన తర్వాతనే ఇహ్రాం నిబంధనల నుండి బయటపడతారు.

ఇంకా ఆవిడ ఇలా జతచేసారు:

فَطَافَ الَّذِيْنَ أَهَلُّوْا بِالْعُمْرَةِ بِالْبَيْتِ وَبِالْصَّفَا وَالْمَرْوَةِ ثُمَّ حَلُّوْا ثُمَّ طَافُوْا طَوَافاً آخَرَ بَعْدَ أَنْ رَجَعُوْا مِنْ مِنًى لِحَجِّهِمْ

ఫ తాఫల్లదీనఅహల్లూ బిల్ ఉమ్రతి బిల్బైతి వబిస్సఫా వల్ మర్వతి థుమ్మహల్లూ థుమ్మతాఫూ తవాఫస్ ఆఖర బఅద అస్ రజఊ మిస్ మిన్నీ లిహజ్జిహిమ్

ఎవరైతే ఉమ్రహ్ కొరకు ఇహ్రాం ధరించారో, వారు కఅబహ్ గృహ తవాఫ్, సఫా మరియు మర్వహ్ ల మధ్య సయీ పూర్తి చేసిన తర్వాత ఇహ్రాం నిబంధనల నుండి బయటపడతారు. హజ్ పూర్తి చేసి, మీనా నుండి మరలి వచ్చిన తర్వాత వారు మరో తవాఫ్ పూర్తి చేయాలి.

ఆయెషా రదియల్లాహు అన్హా ఉల్లేఖనలోని "ఉమ్రహ్ కొరకు ఇహ్రాం ధరించిన వారు, హజ్ పూర్తి చేసి మీనా నుండి మరలి వచ్చిన తర్వాత మరో తవాఫ్ పూర్తి చేయాలి" అనే పలుకులలోని తవాఫ్ పదం సఫా మరియు మర్వాల మధ్య సయీ ని సూచిస్తుంది. పై హదీథు యొక్క ఉత్తమమైన వివరణ ఇదే (ఇక్కడ తవాఫ్ పదం సయీను సూచిస్తుంది). ఆయేషా రదియల్లాహు అన్హా హదీథులోని తవాఫ్ పదం, తవాఫె ఇఫాదహ్ ను సూచిస్తుందని అభిప్రాయపడేవారి అభిప్రాయం సరైన అభిప్రాయం కాదు. ఎందుకంటే, తవాఫె ఇఫాదహ్ ప్రతి హజ్ యాత్రికుడు చేయవలసిన  తప్పని సరి హజ్ ఆచరణ – ఏ పద్ధతిలో హజ్ చేస్తున్న వారైనా సరే. పై సూచనలోని తవాఫ్ ప్రత్యేకంగా హజ్ పూర్తి చేసి మీనా

నుండి మరలి వచ్చిన హజ్జె తమత్తు చేసేవారి కొరకు నిర్దేశించబడిన సఫా మరియు మర్వాల మధ్య చేయవలసిన తవాఫ్ (సయీ) మాత్రమే. అల్లాహ్ యొక్క అనుగ్రహం వలన ఈ విషయం తేటతెల్లంగా, స్పష్టంగా ఉన్నది మరియు మెజారిటీ పండితుల అభిప్రాయం కూడా ఇదే. సహీహ్ బుఖారీలో నమోదు చేయబడిన అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ రదియల్లాహు అన్హుమా యొక్క క్రింది ఉల్లేఖన దీనిని మరింత స్పష్టంగా వివరిస్తున్నది:

హజ్జె తమత్తు గురించి అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ రదియల్లాహు అన్హుమా ను అడుగగా, ఆయన ఇలా వివరించారు:"ముహాజిరీనులు, అన్సారులు మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క భార్యలు అంతిమ హజ్ కొరకు ఇహ్రాం స్థితిలోనికి ప్రవేశించారు మరియు మేము కూడా అలాగే ఇహ్రాం ధరించాము. మేము మక్కా చేరుకున్న తర్వాత, తమతో పాటు ఖుర్బానీ పశువులు తీసుకు వచ్చిన వారు తప్ప, మిగిలిన వారు తమ హజ్ ఇహ్రాంను ఉమ్రహ్ ఇహ్రాంగా మార్చుకోమని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మమ్మల్ని ఆదేశించారు. అందువలన మేము కాబహ్ గృహ తవాఫ్, సఫా మరియు మర్వహ్ ల మధ్య సయీ పూర్తి చేసాము. ఆ తర్వాత మేము మా భార్యల దరి చేరాము (ఇహ్రాం స్థితి నుండి విడుదల కావటం వలన,

దాంపత్య సుఖం అనుభవించాము) మరియు మామూలు దుస్తులు ధరించాము. ఖుర్బానీ పశువులు తమతో పాటు ఉన్న వారిని అలా చేయవద్దని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. ఎందుకంటే ఖుర్బానీ పశువులు వాటి గమ్యం అంటే మీనా చేరుకోనంత వరకు వారు విడుదల కాలేరు. దిల్ హజ్ 8వ తేదీన హజ్ కొరకు ఇహ్రాం ధరించమని ఆయన మమ్ముల్ని ఆదేశించారు. ఆ తర్వాత మేము హజ్ ఆచరణలన్నీ పూర్తి చేసిన తర్వాత మేము తిరిగి మక్కహ్ చేరుకుని, మరలా కఅబహ్ గృహ తవాఫ్ చేసి, సఫా మరియు మర్వహ్ ల మధ్య సయీ చేసాను."

హజ్జె తమత్తు పద్ధతిలో హజ్ చేసేవారు తప్పకుండా రెండు సార్లు సయీ చేయాలని మేము తెలిపిన విషయాన్నే పై విరణాత్మకమైన ఉల్లేఖన సుస్పష్టంగా ధృవీకరిస్తున్నది. ముస్లిం హదీథులో నమోదు చేయబడిన జాబిర్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనలోని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఆయన సహచరులు కేవలం ఒక్కసారే సఫా మరియు మర్వహ్ ల మధ్య తవాఫ్ (సయీ) చేసారనే విషయంలో కేవలం అలాంటి సహచరుల గురించే ఉద్దేశించబడింది ఎవరైతే తమతో పాటు ఖుర్బానీ పశువు వెంటబెట్టుకు వచ్చారో. ఎందుకంటే వారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు తమ ఇహ్రాం స్థితిని కొనసాగించారు. హజ్ మరియు ఉమ్రహ్ రెండూ పూర్తి చేసిన తర్వాతే వారు ఇహ్రాం స్థితి

నుండి విడుదల అవుతారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడా ఏకంగా హజ్ మరియు ఉమ్రహ్ రెండింటి కొరకు ఇహ్రాం ధరించారు (హజ్జె ఖిరాన్ పద్ధతి). ఎవరైతే తమతో పాటు ఖుర్బానీ పశువును వెంటబెట్టుకుని వచ్చారో, వారు ఏకంగా హజ్ మరియు ఉమ్రహ్ రెండింటి కొరకు ఇహ్రాం స్థితిలోనికి ప్రవేశించాలని, అంతేగాక హజ్ మరియు ఉమ్రహ్ పూర్తయ్యే వరకు వారు ఇహ్రాం నిబంధనలన్నింటినీ పాటించాలని ఆయన ఆదేశించారు. ఎందుకంటే ఇది హజ్ ఖిరాన్ పద్ధతి. కాబట్టి, పైన పేర్కొనబడిన జాబిర్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన మరియు ఇతర ప్రామాణిక ఉల్లేఖనల ఆధారంగా, ఎవరైతే ఏకంగా హజ్ మరియు ఉమ్రహ్ చేయబోతున్నారో, వారు ఒక సయీ మాత్రమే చేయాలి.

ఎవరైతే కేవలం హజ్ మాత్రమే చేయాలని ఇహ్రాం స్థితిలోనికి ప్రవేశిస్తారో మరియు బలిపశువులు ఖుర్బానీ చేసే దినం వరకు ఇహ్రాం స్థితిలోనే ఉంటారో, వారు కూడా కేవలం ఒక సయీ మాత్రమే చేయాలి. కాబట్టి ఖారిన్ (హజ్జె ఖిరాన్ పద్ధతిలో హజ్ చేసేవారు) మరియు ముఫ్రిద్ (హజ్జె ఇఫ్రాద్ పద్ధతిలో హజ్ చేసేవారు) తవాఫె ఖుదూమ్ తర్వాత సయీ చేస్తే, తవాఫె ఇఫాద తర్వాత మరలా సయీ చేయవలసిన అవసరం లేకుండా అదే వారి కొరకు సరిపోతుంది. ఈ సరైన అభిప్రాయం ఆయేషా

రదియల్లాహు అన్హా, అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ రదియల్లాహు అన్హుమా మరియు జాబిర్ రదియల్లాహు అన్హుల ఉల్లేఖనల కారణంగా తలెత్తిన విభేదాలను పరిష్కరించి వేస్తున్నది.

అంతేగాక, మరో అడుగు ముందుకు వేసి ఆయేషా రదియల్లాహు అన్హా మరియు అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ రదియల్లాహు అన్హుమాల ప్రామాణిక ఉల్లేఖనలు హజ్జె తమత్తు పద్ధతిలో హజ్ చేసేవారి రెండో సయీని సమర్ధిస్తుండగా, జాబిర్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన ఈ అభిప్రాయానికి భిన్నంగా దానిని ఖండిస్తున్నది. హదీథు శాస్త్ర నియమాలను అనుసరించి, ఏదైనా విషయం గురించి భిన్నమైన ఉల్లేఖనలలోని సమర్ధించే ఉల్లేఖనకు ఖండించే ఉల్లేఖనపై ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

సుబ్ హానల్లాహ్ - అల్లాహ్ లోపాలకు అతీతుడు.

ఓ అల్లాహ్! సరైన మార్గాన్నే మేము అనుసరించేలా చేయి.

అల్లాహ్ కు తప్ప - ఇంకెవ్వరికీ ఆ శక్తీ, ఆధిపత్యమూ లేదు.